## కాలమ్ రాయని కథ

మా ఆఫీసుకి కొత్తగా విశ్వం అని ఒకతను వచ్చాడు. వచ్చిన కొద్ది రోజులలోనే అందరితో కలుపుగోలుగా వుండటం, మాట కలుపుకోవడంద్వారా అందరికీ స్నేహపాత్రుడయ్యాడు. నేను కూడ కొంచెం స్నేహ శీలిని కనుక అందరి కంటె నాకే ఎక్కువ దగ్గర వాడయ్యాడు. ఒక రోజు సాయంత్రం ఆఫీసు అయినాక "ఒకసారి మాయింటికి రండి" అని పిలిచాడు. ఇల్లు

## బెస్ట్ ఫ్రెండ్

దూరమే అయినప్పటికీ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ, నడుస్తూ వెళ్తున్నాము. అతను ఇంతకు ముందు ఎక్కడెక్కడ పని చేసిందీ, అతని



స్నేహితుల వివరాలు మధ్య మధ్యలో జోక్స్ వేస్తూ వినసొంపుగా చెప్తున్నాడు. అవన్నీ వింటుంటే నాకో అనుమానం వచ్చి అడిగాను. "మీ బెస్ట్ ఫ్రెండ్ ఎవరండీ?" కొంచెంసేపు ఆలోచించి "నా బెస్ట్ ఫ్రెండ్ శ్యామలండీ" అన్నాడు చిరునవ్వుతో. అబ్బో ఈయనకు గర్ల్ ఫ్రెండ్స్ కూడావున్నారు కాబోలుఅనుకున్నాను. కలిసి ఎక్కడెక్కడికి వెళ్ళిందీ, ఏమేమి చేసిందీ, అన్నీ చెపుతూ వాళ్ళిద్దరి మధ్యవున్న స్నేహం ఎంత మధురమైందీ, వారిలో వారికేమైనా అభిప్రాయ భేదాలొస్తే ఎలా సర్దుకుపోయి వారి స్నేహాన్ని కాపాడుకొంటూ వస్తున్నదీ ముచ్చటగా చెప్తున్నాడు. ఇంతలో వాళ్ళిల్లు వచ్చింది. ఇంటికెళ్ళగానే అతని భార్య కాబోలు తలుపు తీసింది. నన్నామెకు పరిచయం చేసి ఆమెను పరిచయం చేస్తూ "నా భార్య శ్యామలండీ, నా బెస్ట్ ఫ్రెండ్" అన్నాడు.

—యార్లగడ్డ కోటేశ్వరరావు

అనుకున్నాం. దాని కొసరవే మేవి కూసాల్ను బేరం చేసేది." అన్నాడు.

ఒంటి కన్నువాడు, "నేను గూడా సూసినా సావి. వేలుకర్చు జేసి మరమ్మత్తు చేసినారు. మరమ్మత్తు పూర్తయినాక వెయ్యి మందికి సమారాధన చేసినారు. కష్టం జేసే నాబోటోనికి పది రూపాయలు జాస్తి ఇస్తే అదిగూడా పుణ్యమే గదాసావి." అన్నాడు.

అతడేదో ఛలోక్తి విసిరినట్టు వాళ్ళిద్దరు గలగల నవ్వారు. సిల్కు జుబ్బామనిషి నవ్వు సమాళించుకుని, "నీ మాదిరిగానే మేవు గూడా అనుకుని ఉంటే దేవలం పని మొదులు పెట్టిన కాడనే ఉండిపోవును." అన్నాడు.

ముత్యాల నాయుడు బండమీద అడుగులు మారుస్తూ, "వొట్టినోరు నవిలేదేవిటికిరా వొడ్డోడా? ఈ ఎండలో నిల్చుకోనుంటే నా కండ్లు బూసులు కమ్మతా ఉండాయి. సరసరామని బేరం తెంపు" అన్నాడు.

ఒంటికన్నువాడు, "నా బేరం ముందుగానే చెప్తినిగ సావి డెబ్బయికి తక్కువైతే ఆ మాటే ఎత్తొద్దండి." అన్నడు.

సిల్కుజుబ్బా మనిషి ఆశ్చర్యపోతూ, నోరు తెరచి, "దేవుని కార్యవని చెప్పినా గూడ నువ్వు ఒక్క మెట్టు దిగవంటావ్రా?" అన్నాడు.

ఒంటి కన్నువాడు నిర్జీవంగానవ్వి, "రొండు రాతికూసాల్ను బేరం చేసేదానికి కారేసుకోనొచ్చినోళ్ళు మీరు. కడుపు కోసరం ఈ బండమీద గోజార్తా ఉండేటోడ్ని నేను. పాపం పుణ్యం అని లెక్కలేసే దానికి నాకు యాడ తీరిందిసావి." అన్నాడు.

ముత్యాల నాయుడు మరింత అసహనంగా అడుగులు మారుస్తూ సిల్కుజుబ్బా మనిషితో, "ఇది వొడిగే బేరం కాదన్నా. వీడు సేరుకు రెండు సేర్లు పట్టే మాటలు మాట్లాడుతా ఉండాడు. ఈని బేరం తెగేటప్పిటికి పొద్దుపోయి చీకటయ్యేట్టుగా ఉంది." అన్నాడు.

పుల్లిగాడు బీడిని రాతిస్తంభం మీద రాచి చెవిలో చెక్కుకుని పైకి లేచాడు. మెల్లగా నడుస్తూ ముత్యాల నాయుడు చెంతకు వచ్చి, "దండాలు సావి" అన్నాడు.

ముత్యాల నాయుడు వెనుదిరిగి చూసి, "నువ్వంట్రా పుల్లిగా. తూకాల బండమీద ఏవి జేస్తా ఉండావురా?" అనడిగాడు.

పుల్లిగాడు వినయంగా చేతులు కట్టుకుని, "మొన్నట్నుంచి ఈ బండమీదనే పన్జేస్తా ఉండాను సావి. కంసలాయన కొలివి కూలగొట్టుకుని ఇంట్లో కూసునింది మొదలుకుని ఈడనేపన్జేస్తా ఉండా. ఈ మూడు దినాలు కష్టపడి రొండు రాతి కూసాలు చెక్కినాను. మీకు సరిపొయ్యేట్టుగా ఉంటే అవిట్ని తీసక పొండి సావి" అన్నాడు.

ముత్యాల నాయుడు, "ఏవి? ఏవి నీ కూసాలు?" అనడిగాడు.

పుల్లిగాడు, "సూద్దురురండి సావి" అంటూ వాళ్ళను తీసుకెళ్ళి తను చెక్కిన రెండు స్తంభాలను చూపించాడు.

వాళ్ళు మళ్ళీ టేపును విప్పిస్తంభాల పొడవు వెడల్పులను కొలవసాగారు. ఒంటికన్నువాడు నిస్పత్తువగా తన స్తంభాలవద్ద కూర్చుని ఇటే చూడసాగాడు.

కొలవడం ముగించి సిల్కుజుబ్బా మనిషి "ఎంతకిస్తావు రొండూ కలిపి?" అన్నాడు.

"మీతో బేరం వేంటి సావి. ఆ ముసిలోనికి చెప్పిన కాడికే తోలుకుని పొండి"

సిల్కుజుబ్బా మనిషి వెంటనే జేబులో చేయి వేసి పైకంతీసి పుల్లిగాడికిచ్చి "ఇంద, అరవై రూపాయలు. లెక్క సరి చూసుకో" అన్నాడు.

పుల్లిగాడు ఆ కాగితాలను లెక్క పెట్టుకోసాగాడు. ముత్యాలనాయుడు రాతి స్తంభాలను చేతితో తడుముతూ, పరిశీలనగా చూడసాగాడు.

పుల్లిగాడు కాగితాలను లెక్కపెట్టడం ముగించి, "సరిగ్గా ఉంది సావి. అరవై రూపాయలుండాయి" అన్నాడు.

ముత్యాలనాయుడు, "రూపాయలు సరిగ్గా ఉండాయిగాని, సొత్తులో నాణ్యం లేదుగదరా. గేళ్ళు మడవనేలేదు. పక్కలు గరుకుగా ఉండాయి" అన్నాడు.

పుల్లిగాడు, "గేళ్ళు మడిచేది ఎంతసేపు సావి. మీరీ కూసాలను ట్రాక్టరులో ఏసుకుని పొండి నేను కొరముట్లు తీసుకుని నేరుగా దేవలం కాడికొస్తా. గెడిసేపిట్లో గేళ్ళు మడిచేసి, పక్కలు నునుపు చేసేస్తా" అన్నాడు.

సిల్కుజుబ్బా మనిషి, "అదీ, పనోడంటే అట్టుండాల. దుడ్డుతో పొద్దుంటుంది. రేపు పోతుంది. నువ్వేదన్నా పన్జేస్తే దాన్ని నలుగురూ మెచ్చుకోవాల. అదీ కావాల్సింది." అని జేబులోంచి మరో పది రూపాయల నోటు తీసి పుల్లిగాడికిచ్చి, "ఇంద కొరముట్లు తీసుకుని దేవలం కాడికొచ్చెయ్. పొద్దు పొయ్యేలోగా గేళ్ళు మడిచి, పక్కలు నునుపు చేసెయ్" అన్నాడు.